## క్లుప్తంగా

### హోం ఓటింగ్‌ను సద్వినియోగం చేసుకోవాలి


ఫారం12-డి పత్రాలను అందిస్తున్న తహసీల్దార్ కె.ఆనందరావు

పార్వతీపురంటౌన్: హోం ఓటింగ్‌ను సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ కె.ఆనందరావు కోరారు. ఈ మేరకు మంగళవారం ఆయన హోం ఓటింగ్‌కు సంబంధించి ఫారం12-డి పత్రాలను పట్టణంలో పలువురికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 85 ఏళ్ల నిండిన వయోవృద్ధులు, దివ్యాంగులకు ఎలక్షన్ కమిషన్ హోం ఓటింగ్ అవకాశం కల్పించిందని, అందుకోసం దరఖాస్తు చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఫారం12-డితో హోం ఓటింగ్ దరఖాస్తు చేసుకోవచ్చని తెలియజేశారు.

### వైఎస్సార్‌సీపీలో చేరిన టీడీపీ మాజీ కౌన్సిలర్


వైఎస్సార్‌సీపీలో చేరిన టీడీపీ మాజీ కౌన్సిలర్ కొనదాం ఆనంద్

పార్వతీపురం టౌన్: పార్వతీపురం పురపాలక సంఘంలోని 22వ వార్డు మాజీ కౌన్సిలర్ టీడీపీకి చెందిన కొనదాం ఆనంద్ ఎమ్మెల్యే అలజంగి జోగారావు సమక్షంలో మంగళవారం ఆయన క్యాంప్ కార్యాలయంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జోగారావు ఆయనకు పార్టీ కండువా వేసి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు కొండపల్లి బాలకృష్ణ, పార్టీ ఫ్లోర్ లీడర్ మంత్రి రవికుమార్, కౌన్సిలర్ ఎన్.సుధీర్ కుమార్, సీనియర్ నాయకులు పాత గౌరీశంకర్ తదితరులు పాల్గొన్నారు.

### గుచ్చిమి ఉపసర్పంచ్‌కు పరామర్శ


గ్రామస్తులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అలజంగి జోగారావు

సీతానగరం: మండలంలోని గుచ్చిమి ఉపసర్పంచ్ ఆర్‌వీ రమణమూర్తి కుటుంబాన్ని ఎమ్మెల్యే అలజంగి జోగారావు ఎమ్మెల్యే జోగారావు మంగళవారం పరామర్శించారు. గుచ్చిమి ఉపసర్పంచ్ ఆర్‌వీ రమణమూర్తి అక్క తెంటు లక్ష్మి ఇటీవల మృతిచెందినట్లు సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే అలజంగి జోగారావు రమణమూర్తి గ్రామానికి వచ్చి ఆయన కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఎమ్మెల్యేతో కలిసి పరామర్శించిన వారిలో పీఏసీఎస్ చైర్మన్ పి లక్ష్మునాయుడు, సర్పంచ్ ఎం.శ్రీదేవి, మాజీ సర్పంచ్ ధనుంజయ నాయుడు, వైఎస్సార్‌సీపీ స్థానిక నాయకులు బి.శంకరరావు, ఎం.మన్మథ రావు, సీహెచ్ అప్పలనాయుడు, వైఎస్సార్‌సీపీ పార్వతీపురం పట్టణ అధ్యక్షుడు కొండపల్లి బాలకృష్ణ, చెల్లాపు అప్పలనాయుడు ఉన్నారు.

### మండుతున్న ఎండలు


ఎండ తీవ్రతకు మధ్యాహ్నం ఖాళీగా దర్శనమిస్తున్న ఆర్టీసీ కాంప్లెక్స్ రోడ్డు

పాలకొండ రూరల్: ఏజెన్సీ కలబోసి ఉన్న పాలకొండ నియోజకవర్గంలో మండుతున్న ఎండలతో ప్రజలు హడలిపోతున్నారు. పగటిపూట ఉష్ణోగ్రతలు గణనీయంగా పెరుగుతుండటం, వడ గాలులు వీస్తుండటంతో అన్ని వర్గాలపై ఈ ప్రభావం పడుతుంది. ఉదయం 11 గంటల నుంచి ఎండ తీవ్రత మరింతగా ఉండటంతో చిరు వ్యాపారులు, రోడ్లపై బళ్లపై సరుకులు ఉంచి అమ్మకాలు చేపడుతున్న వారు ఎండ ధాటికి గురవుతున్నారు. పగటిపూట ఉష్ణోగ్రతల కారణంగా శరీరంలో నీటి నిల్వలు తగ్గి వడదెబ్బ బారిన పడే అవకాశం ఉందని వైద్యులు స్పష్టం చేస్తున్నారు. దాదాపు 42 డిగ్రీల ఉష్ణోగ్రతలు మంగళవారం నమోదు కావటం, వడగాలులు తీవ్రత అధికంగా ఉంటుందని వాతావరణ శాఖ హెచ్చరికలతో కూడిన సమాచారం సెల్‌ఫోన్లుకు వస్తుండటంతో స్థానికులు అప్రమత్తమయ్యారు.

# భక్తిశ్రద్ధలతో ఉగాది వేడుకలు


సాలూరు: కన్యకాపరమేశ్వరి ఆలయంలో బంగారు చీరతో అమ్మవారు


పార్వతీపురం టౌన్: క్యూలో బారులు తీరిన భక్తులు


సాలూరు: ప్రత్యేక అలంకరణలో ఉన్న కామాక్షమ్మ ఆలయంలో ఏకామ్రనాథ స్వామి


పార్వతీపురం టౌన్ వరసిద్ధి వినాయక ఆలయంలో పూజలు చేస్తున్న అర్చకులు

పార్వతీపురం టౌన్: జిల్లా కేంద్రంలోని పలు దేవాలయాల్లో తెలుగువారి పండగ శ్రీ క్రోధి నామ సంవత్సర ఉగాది పర్వదినాన్ని అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. మంగళవారం ఉదయం 5గంటల నుంచి జిల్లా కేంద్రంలోని అన్ని ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రధానరహదారిలో గల వరసిద్ధి వినాయక ఆలయంలో స్వామివారిని పూజించేందుకు భక్తులు బారులుతీరారు. అలాగే బెలగాంలోని శ్రీ కల్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. నూతన సంవత్సరం తమ జీవితాల్లో వెలుగులు నింపాలని ఆలయాల్లో పూజలు నిర్వహించారు. అనంతరం పంచాంగ శ్రవణంలో పాల్గొన్నారు.

**ఏరుపూసి పొలం దున్ని..**

బలిజిపేట: ఉగాది సందర్భంగా గ్రామాల్లో రైతులు మంగళవారం తెల్లవారుజామున ఏరువాక కార్యక్రమాన్ని నిర్వహించారు. రైతులు వారివారి పేర్ల ఆధారంగా మంచి ముహూర్తంతో పొలాల్లో ఏరువాక పూశారు. ముందుగా ఏరువాక కోసం నాగలిని సిద్ధం చేసుకుని మంగళవారం ఉదయం వారి పేరున కుదిరిన మంచి ముహూర్త సమయంలో పొలంలో ఏరుతో దున్నడం ప్రారంభించారు. ఉగాది సందర్భంగా గ్రామాల్లోని ఆలయాల్లో భక్తులు స్వామివారిని దర్శించుకుని ధూపదీప నైవేద్యాలు సమర్పించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమంలో రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

**సాలూరులో ఉగాది శోభ**

సాలూరు: పట్టణంలో మంగళవారం ఉగాది శోభ సంతరించుకుంది. ఉగాది పండగను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. షడ్రుచులతో కూడిన పచ్చడి చేసుకుని అందరూ ఆరగించి పంచాగ శ్రవణంలో పాల్గొన్నారు. ఏయే రాశులకు ఈ ఏడాది ఎలా ఉంటుందో తెలుసుకున్నారు. ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా పట్టణంలోని కన్యకాపరమేశ్వరి ఆలయంలో భక్తులు సమకూర్చిన బంగారం చీర, వెండి చీరలతో సంప్రోక్ష, తదితర పూజా కార్యక్రమాలను శాస్త్రోక్తంగా అర్చకులు నిర్వహించారు. కామాక్షమ్మ , పంచముఖేశ్వర


అంపావల్లిలో పొలం దున్నుతున్న రైతు

స్వామి, వేంకటేశ్వరస్వామి, సాయిబాబా తదితర ఆలయాలను ప్రత్యేకంగా అలంకరణ చేశారు. అధిక సంఖ్యలో భక్తులు పూజల్లో పాల్గొన్నారు.

**సీతానగరం మండలంలో..**

సీతానగరం: తెలుగు సంవత్సరాన్ని పురస్కరించుకుని సంస్కృతి సంప్రదాయాలకు అద్దం పడుతూ గ్రామాల్లో ప్రజలు మంగళవారం ఆనందోత్సాహాల మధ్య ఉగాది పర్వదినాన్ని నిర్వహించుకున్నారు. క్రోధినామ సంవత్సరం సందర్భంగా రైతులుంతా



సాలూరుసాయిబాబా ఆలయంలో జరుగుతున్న పూజలు

సోమవారం రాత్రి కొత్తనాగళ్లు, పశువులకు స్నానాలు చేయించి ప్రత్యేక పూజలు చేశారు. పంచాంగ శ్రవణం సమయంలో అర్చకుల సూచనల


సాలూరు: ప్రత్యేక అలంకరణలో దేశమాంబ తల్లి

మేరకు మంగళవారం వేకువజామున పొలాల్లో ఏరువాక కార్యక్రమాన్ని నిర్వహించారు.

# మేలు మరిచిపోవద్దు


బలిజిపేట: పెదపెంకిలో ఇంటింటి ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే జోగారావు


నారన్నాయిడువలసలో ఇంటింటి ప్రచారం చేస్తున్న శ్రీకాంత్

బలిజిపేట: ప్రజలకు మేలుచేసే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని మరిచిపోవద్దని, రానున్న ఎన్నికలలో ఫ్యాన్ గుర్తుపై ఓటువేసి వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలని ఎమ్మెల్యే జోగారావు కోరారు. ఈ మేరకు బలిజిపేట మండలంలోని పెదపెంకిలో మంగళవారం ఆయన ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటినుంచి ప్రజలకు మేలు చేసిందే తప్ప ఎటువంటి అన్యాయం చేయలేదన్నారు. మేలుచేసే ప్రభుత్వాన్ని తిరిగి గెలిపించుకోవాలని కోరారు. గతంలో ప్రభుత్వాలు ఏమి చేశాయో మీకు తెలునని, ఆ పాలనకు, వైఎస్సార్‌సీపీ పాలనకు తేడాను గమనించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ పాపారావు, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు పి.మురళీకృష్ణ, ఎంపీపీ నాగమణి, జెడ్పీటీసీ ఎ.రవికుమార్, ఎంపీటీసీ సునీత, సీహెచ్.సత్యం నాయుడు, జగన్, శ్రీనివాసరావు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**సంక్షేమ ప్రభుత్వాన్ని గెలిపించండి**

బలిజిపేట: అన్నివర్గాలకు సంక్షేమాన్ని అందిస్తున్న ప్రభుత్వాన్ని తిరిగి గెలిపించుకోవాలని తూర్పు కాపు కార్పొరేషన్ చైర్మన్ మామిడి శ్రీకాంత్ తెలిపారు. మండలంలోని నారన్నాయుడువలసలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందాయని తెలిపారు. అంతటి మేలుచేసే ప్రభుత్వం జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వమని అటువంటి ప్రభుత్వాన్ని తిరిగి అధికారంలోకి తీసుకురావాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ప్రతి పేదవాడికి మేలు జరిగిందా? లేదా? అని ఇంటింటికి తిరిగి వారిని అడిగి తెలుసుకున్నారు. అటువంటి ప్రభుత్వానికి మనమందరం అండగా ఉండాలని పిలుపునిచ్చారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీని గెలిపించాలని కోరారు. మన అసెంబ్లీ, పార్లమెంటు అభ్యర్థులుగా బరిలో ఉన్న ఎమ్మెల్యే జోగారావును, పార్లమెంటు అభ్యర్థిని తనూజారాణిని గెలిపించాలన్నారు. ప్రజలకు మేలుచేసే సీఎం జగన్‌మోహన్ రెడ్డి లాంటి నాయకుడిని గెలిపించుకోవాలని, తిరిగి అధికారంలోకి తీసుకువచ్చి సంక్షేమ పథకాలు అమలయ్యేలా చూసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సూరపునాయుడు, మాధవనాయుడు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# అందుబాటులో ఆయుష్ మందులు


ఆయుర్వేద అస్పత్రిలో వైద్య సేవలందిస్తున్న డాక్టర్ టి.హేమాక్షి


ఆస్పత్రి ప్రాంగణంలో నాటిన ఔషధ మొక్కలు

సీతానగరం: మండలంలోని బూర్జ ఆయుష్ ఆస్పత్రిలో ఉన్న మందులతోనే దీర్ఘకాలిక వ్యాధులు తగ్గుతాయని ఆయుష్ వైద్యాధికారి టి.హేమాక్షి అన్నారు. ఈ మేరకు మంగళవారం ఆమె బూర్జ ఆయుర్వేద ఆస్పత్రిలో మాట్లాడుతూ గ్రామాల్లో కీళ్లవాపులు, నొప్పులు, జలుబు దగ్గు, ఉబ్బసం, ఊబకాయం, సుగర్, కాళ్లుచేతులు తిమ్మిర్లు ఎక్కడం, మలబద్ధకం, అతిమూత్రం తదితర వ్యాధులతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఇటీవల నిర్వహించిన ఆరోగ్య సురక్ష వైద్యశిబిరాల్లో గుర్తించినట్లు చెప్పారు. సురక్ష వైద్య శిబిరాలు నిర్వహించిన నాటి నుంచి ఆయుర్వేద మందులపై రోగుల్లో నమ్మకం కలిగిన తరువాత గ్రామాల్లో ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి మందులు అందజేస్తున్నామని తెలిపారు. ఆస్పత్రి ప్రాంగణమంతా మరమ్మతులు చేపట్టడం, ఆస్పత్రిని అభివృద్ధి చేయడంతో నీటివసరులు సమకూర్చుకుని ఆస్పత్రి ప్రాంగణంలో నర్సరీ పెంపకం చేపట్టినట్లు చెప్పారు. అందుబాటులో లేని ఔషధ మొక్కలను దూర ప్రాంతాలనుంచి ఆన్‌లైన్‌లో సేకరిస్తున్నట్లు తెలిపారు. అలాగే ఆస్పత్రిలో ఆయుర్వేద మందులతో పాటు యోగాసనాలతో వ్యాధులను నయం చేయనున్నట్లు తెలియజేశారు. యోగాసనాలు వేయడానికి శిక్షణ పొందిన ఇన్‌స్ట్రక్టర్‌ను నియమించినట్లు చెప్పారు. ఆయుర్వేద మందులతో పాటు యోగాసనాలు వ్యాధి నిర్మూలనకు దోహదపడుతున్నాయని స్పష్టం చేశారు.



## నిడగల్లులో తీరనున్న మంచినీళ్ల సమస్య

- రూ.80 లక్షలతో ఇంటింటి కుళాయిల ఏర్పాటు


నిడగల్లులో కుళాయిల తీరును పరిశీలిస్తున్న ఏఈ పవన్‌కుమార్

సీతానగరం: మండలంలోని పెద్దగ్రామమైన నిడగల్లు గ్రామ ప్రజలు దశాబ్దాలుగా ఎదుర్కొంటున్న మంచినీటి సమస్య త్వరలో తీరనుందని ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ ఆర్.పవన్‌కుమార్ అన్నారు. ఈ మేరకు మంగళవారం ఆయన నిడగల్లులో ఇంటింటి కుళాయిలకు కడుతున్న సీసీ దిమ్మలను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం 2023-24 ఆర్థిక సంవత్సరంలో నిడగల్లులో మంచినీటి సమస్య ఉందని అప్పట్లో ప్రజా ప్రతినిధులు, ఉన్నతాధికారులకు తెలియజేయడం వల్ల సాధారణ ఎన్నికలు వచ్చే సమయానికి మంచినీటి సమస్య పరిష్కరించనున్నామని హామీ ఇచ్చారు. ఈ మేరకు ప్రభుత్వం నిధులు విడుదల చేయడంతో టెండర్లు పిలిచి పనులు ప్రారంభించామని, జేజేఎం నిధులు రూ.80 లక్షలు విడుదల చేయడంతో గ్రామంలో ఉన్న ప్రతి ఇంటికీ కుళాయిలు ఏర్పాటు చేసేందుకు ఉన్నతాధికారుల సూచనల మేరకు పనులు జరుగుతున్నాయని వివరించారు. గ్రామంలోని 1,000 ఇళ్లకు ఇప్పటికే ట్యాప్‌లు అమర్చామని, కుళాయిలకు సీసీ బోదెలు కడుతున్నట్లు తెలిపారు. అలాగే పెదభోగిలి పంచాయతీలో మంచినీటి సమస్య ఉందని ప్రధాన పైప్‌లైన్ మరమ్మతుల బారిన పడడంతో ప్రజలకు పంపిణీ చేయాల్సిన నీరంతా ఆరుబయటకు వృథాగా పోతోందన్నారు. మరమ్మతులు పూర్తయిన వెంటనే తాగునీటి సమస్య పరిష్కారం కానున్నట్లు తెలియజేశారు.

# పల్లెల్లో ప్రగతి బాటలు


నాడు: అధ్వానంగా ఉన్న పార్వతీపురం మక్కువ రహదారి


నేడు: నిర్మాణం పూర్తయిన రహదారి

పార్వతీపురంటౌన్: గత టీడీపీ ప్రభుత్వ హయాంలో పల్లెల్లో రోడ్లు సరిగ్గాలేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనేవారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత పల్లెదారుల రూపురేఖలు పూర్తిగా మారిపోయాయి. ఎక్కడచూసినా సిమెంట్, తారురోడ్లు దర్శనమిస్తున్నాయి. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా రోడ్లపై ప్రయాణం సాగిస్తున్నారు. పార్వతీపురం-మక్కువ రహదారులు గతంలో అధ్వానంగా ఉండేది. ఈ విషయాన్ని ఆయా గ్రామస్తులు ఎమ్మెల్యే అలజంగి జోగారావు దృష్టికి తీసుకువెళ్లగా ఆయన వెంటనే స్పందించి ప్రభుత్వానికి నివేదికలు అందజేశారు. దీనిపై స్పందించిన రాష్ట్రప్రభుత్వం ఆర్అండ్‌బీ నిధుల ద్వారా రూ. 60లక్షలు వెచ్చించి రోడ్లు నిర్మించింది. దీంతో రహదారి మార్గమధ్యంలోని ఆయా గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

**కొత్త రహదారులతో ఇబ్బందులు తీరాయి**



పార్వతీపురం-మక్కువ రహదారిలో గతంలో గుంతలతో అవస్థలు పడేవాళ్లం, ఎన్నోప్రమాదాలు జరిగినా గత పాలకులు పట్టించుకున్న దాఖలాలు లేవు. ఈ విషయాన్ని ఎమ్మెల్యే అలజంగి జోగారావు దృష్టికి తీసుకువెళ్లిన వెంటనే స్పందించి రహదారి నిర్మాణం పూర్తిచేశారు. కొత్త రోడ్లు వేయడంతో రహదారి ఇబ్బందులు తీరాయి.

– బెలగాపు సంపత్ కుమార్, పార్వతీపురం

## జై శ్రీరామ్.. జై జై శ్రీరామ్


జై శ్రీరామ్ నినాదాలతో హోరెత్తిస్తున్న యువత

సాలూరు: పట్టణంలోని వీధులు జై శ్రీరామ్..జైజై శ్రీరామ్ నినాదాలతో మార్మోగాయి. శ్రీరామ లీలా నవ వసంత రాత్రోత్సవాల నేపథ్యంలో మంగళవారం పట్టణంలోని డబ్బివీధి, వెలమపేట తదితర ప్రాంతాల్లో శ్రీసీతారామాంజనేయ లక్ష్మణ స్వాములకు తిరువీధి నిర్వహించారు. యువత కాషాయ జెండాలను చేతబుచ్చుకుని జై శ్రీరామ్ నినాదాలతో హోరెత్తించారు. మహిళలు కోలాటం ప్రదర్శన చేశారు. అద్భుతంగా జరిగిన ఈ కార్యక్రమాలతో స్థానికంగా ఆధ్యాత్మికతతో కూడిన సందడి వాతావరణం నెలకొంది.


సీతారామ లక్ష్మణులను ఊరేగింపుగా తీసుకువస్తున్న భక్తులు


కోలాటం ఆడుతున్న మహిళలు